క్లుప్తంగా

ఘనంగా ఎన్ఎస్ హార్దికర్ జయంతి



హార్దికర్ చిత్రపటానికి నివాళ్ళర్పిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ హార్దికర్ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట: ఈ నెల 9న యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించనున్న కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని ఆ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి కోరారు. పట్టణ కేంద్రంలో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. బైక్ ర్యాలీ, కార్నర్ మీటింగ్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రచారాన్ని ఉధృతం చేయాలి



మాట్లాడుతున్న దోసూరి వీరారెడ్డి

చౌటుప్పల్ : ఇంటింటి ప్రచారాన్ని ఉధృతం చేయాలని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గం పరిధిలోని కో–ఆర్డినేటర్లు, మండల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. జేపీ నడ్డా బహిరంగ సభను విజయవంతం చేయడానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రభారీ వనం మధన్ మోహన్, దర్శనం వేణు, సోమ నర్సింహ, యాస అమరేందర్‌రెడ్డి, కోమటి వీరేషం, బత్తుల జంగయ్య, పిట్టల శ్రీను, చినుకని మల్లేశం, సుర్వి రాజు, పెంబళ్ల జానయ్య, వలిగొండ ఆంజనేయులు, సత్యం, ఎల్లప్ప, రాజేందర్, దాచేపల్లి నర్సింహ, కాసాల జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరినవారికి కండువా కప్పుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూర్: మండలంలోని నాంచారిపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పైళ్ల వినోద సుధాకర్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో ఆయన నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బచ్చ శ్రీనివాస్, పైళ్ల కృష్ణారెడ్డి, తుడిమిల్ల వెంకన్న, బచ్చు శ్రీధర్, పైళ్ల పద్మారెడ్డి, పైళ్ల జయమ్మ, అండాలు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన జెడ్పీటీసీ గోరుపల్లి శారద భర్త గోరుపల్లి సంతోష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో తన అనుచరులతో కలిసి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, భీమాగాని నర్సయ్య, కొల్లు రామచంద్రు, వరికుప్పల రాములు, వరికుప్పల వెంకన్న ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామ చంద్రు గౌడ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

నాంపల్లి : మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి సవ్య, పల్లేటి ఆఫియా ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 9.5 జీపీఏ సాధించారు. విద్యార్థులను స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో సతీష్, అంజయ్య, శ్రీను, జగన్, శ్రీకాంత్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం

- జిల్లావ్యాప్తంగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- నేలరాలిన మామిడి కాయలు



రాజాపేట : నెమిల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలిచిన వర్షపు నీరు



బొమ్మలరామారం : కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం



ఆలేరురూరల్ : కొలనుపాకలో ఎల్లమ్మ ఆలయం వద్ద విరిగిపడిన చెట్టు



చౌటుప్పల్ : వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం బస్తాల మధ్య నిలిచిన వర్షపు నీరు

భువనగిరి: భువనగిరి పట్టణంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రహదారుల్లో వరద నీరు ప్రవహించడంతో డ్రైయినేజీలు పొంగిపొర్లాయి. ఆర్టీసీ బస్టాండ్, భువనగిరి కోర్టు ఆవరణ వరద నీటితో నిండిపోయింది. పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

భువనగిరి రూరల్ : మండలంలో మంగళవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. మామిడి , బత్తాయి తోటల్లో కాయలు నేలరాలాయి, మండలంలోని అనాజీపురం గ్రామంలోని ఐకేపీ సెంటర్‌లోని 70 ధాన్యం కుప్పలు, తూకం వేసిన 700 బస్తాలు వర్షానికి తడిసిపోయాయి.

వలిగొండ : మండలవ్యాప్తంగా మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం పూర్తిగా తడిసింది. వర్షం కారణంగా మండలంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

మోటకొండూర్: మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురుగాలులకు చెట్లు విరిగిపడ్డాయి.

బొమ్మలరామారం : మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో అపార నష్టం వాటిల్లింది. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి.

రాజాపేట : మండలంలోని నెమిల, కుర్రారం, పారుపల్లి, రాజాపేట గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు తడిసిపోయాయి. ఈదురుగాలులకు మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి.

బీబీనగర్: మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ధా న్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది.

ఆలేరురూరల్ : మండలంలోని మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఆలేరు బీసీ కాలనీ, కొలనుపాకలో ఈదురు గాలులతో విద్యుత్‌స్తంభాలు నెలకొరిగాయి. పలు గ్రామాల్లో చెట్లు విరిగిపడ్డాయి. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది.

రామన్నపేట : మండలవ్యాప్తంగా మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. ఈదురుగాలుల ప్రభావంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు తడిసిపోయాయి.

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

ఆత్మకూరు(ఎం) : మండలవ్యాప్తంగా మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లోని ధా న్యం తడిసిపోయింది. మామిడి కాయలు నేలరాలాయి.

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. సుమారుగా గంటసేపటి వరకు వర్షం పడింది. దీంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం కుప్పలు తడిశాయి .

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. మున్సిపాలిటీ పరిధిలోని మంగలిగడ్డ, కొండాపురం, జామ చెట్ల బావి గ్రామాల్లోని ఎ మామిడికాయలు పూర్తిగా నేలరాలాయి. చెట్లు విరిగిపడ్డాయి. పట్టణంలో అంగడి బజార్ వద్ద విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి.

దేశంలో నియంతృత్వ పాలనను సాగనంపాలి



భువనగిరి టౌన్ : చేనేత కార్మికురాలికి ప్రచార కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

భువనగిరిటౌన్ : దేశంలో నియంతృత్వ పాలనను సాగనంపాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ అమలు చేస్తున్న పథకాలను ఓటర్లకు వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టీ పీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం, నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, బెండ శ్రీకాంత్, చిక్కుల వెంకటేశం, సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఉంటా : చామల



కార్మికులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: భువనగిరి ఎంపీగా తనను గెలిపిస్తే కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలోని పీఈఎల్ కంపెనీలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర, దేశాభివృద్ధి సాధ్యమన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ఆరె ప్రశాంత్ గౌడ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోగ హరినాథ్‌కు సత్కారం



హరినాథ్‌కు అభినందన సత్కారం అందజేస్తున్న నిర్వాహకులు

రాజాపేట : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మంగళవారం కళా సూర్య ఆర్గనైజేషన్ 40సంవత్సరాలు పూర్తి చేస్తున్న సందర్భంగా కవులకు, కళాకారులకు అభినందన సత్కారాలు అందజేశారు. 75మందికి అభినందన సత్కారాలను అందజేయగా మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన కవి బోగ హరినాథ్‌కు కూడా అభినందన సత్కారం అందుకున్నారు. సత్కారం అందుకున్న బోగ హరినాథ్‌ను పలువురు అభినందించారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం



మోత్కూర్: పాలడుగులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూర్: కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మోత్కూర్ మండలంలోని పాలడుగు, దత్తప్పగూడెం, ముశిపట్ల, రాగిబావి, పనకబండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అన్నారు. ప్రజాస్వామ్యానికి బీజేపీ ప్రమాదకారి అన్నారు. కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రుగౌడ్, పైళ్ల సోమిరెడ్డి, ఎండీ సమీర్, పేలపూడి సత్యనారాయణ, చౌదరి, యాదయ్య, దామోదర్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానికేతరులను గెలిపిస్తే అభివృద్ధి శూన్యం

మోత్కూర్ : స్థానికేతరులను గెలిపిస్తే అభివృద్ధి శూన్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ స్థానికేతరుడని నియోజకవర్గ సమస్యలపై అవగాహన లేదన్నారు. సీఎం సన్నితుడు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత, వంగాల సత్యనారాయణ, రామచంద్రు, యానాల దామోదర్ రెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.

'చామల' గెలుపునకు కృషిచేయాలి

అడ్డగూడూరు : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో బుధవారం నిర్వహించనున్న కార్నర్ మీటింగ్‌కు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అధిక సఖ్యలో పాల్గొనాలన్నారు. మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, పాశం సత్యనారాయణ, ఇటుకాల చిరంజీవి, నిమ్మగోటి జోజి, జోస్, సైదులు, అంబేద్కర్ , పాండు, విధ్యాసాగర్ ,విష్ణువర్ధన్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



ఆలేరురూరల్ : అవగాహన కల్పిస్తున్న ఏపీఎం మీనా



భువనగిరి టౌన్ : పోస్టల్ ఓటు వేసి సిరా చుక్కా చూపిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

భువనగిరిటౌన్ : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా నాయకుడు బట్టు రామచంద్రయ్య అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీజేఏసీ నాయకులు శేక్.హమీద్ పాషా, శ్రీనివాసచార్యులు, చిన్నయ్య, గడ్డె నర్సింహ, జిట్టా బాల్ రేడ్డి, సురుపంగా శివలింగం పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : ప్రభుత్వ ఉద్యోగులు ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఉద్యోగులు జేఏసీ జిల్లా చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం పట్టణంలో ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ అధ్యక్షుడు డి.భగత్, ఉద్యోగుల సంఘాల నాయకులు మహమ్మద్ ఆసిఫ్, కే.కౌశిక్ ఉన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని స్థానిక మహిళా సమైఖ్య కార్యాలయంలో మంగళవారం సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలోక్టోరల్ పార్టిసిపేషన్- 2024 లో మహిళలకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మీనా మాట్లాడుతూ ప్రతి మహిళా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మహిళా ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీసీ సరస్వతి, వీఓఏలు, గ్రామ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే వారినే గెలిపించాలి

భువనగిరి రూరల్ : నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. మండలంలోని అనాజీపురంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ, ఏదునూరి మల్లేశం, పల్లెర్ల అంజయ్య, యాదగిరి, వెంకటేశ్, ఏదునూరి వెంకటేశ్ పాల్గొన్నారు.

'చామల'ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



భూదాన్‌పోచంపల్లి : ముక్తాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిరూరల్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసిందని, రైతులకు చేయూతనిస్తున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, నాయకులు చుక్క స్వామి, మోహన్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, కరుణాకర్, బొక్క శ్రీనివాస్‌రెడ్డి, వాసగోని సాయిగౌడ్, జమాల్, నరేష్‌గౌడ్, బాలకృష్ణయాదవ్, సురేష్‌రెడ్డి, అనీల్ గౌడ్, వంశీ, ఉదయ్, శివమణిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి , ఇటికాల చింరజీవి, గూడెపు పాండు, కడారి రమేష్, బాలెంల సైదులు, పవన్, మధుమల్లేష్ , వీరలక్ష్మి, వినోద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : కాంగ్రెస్ భువనరిగి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఎండీ రెహాన్, వనం హర్షిని, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, రామేశ్వరం, నర్సిరెడ్డి, రాపోలు రమేష్, రామచంద్రారెడ్డి, మద్దెపురి అయిలయ్య, గోగు హరిప్రసాద్, చలమల్ల లింగారెడ్డి, బండ దామోదర్‌రెడ్డి, కృష్ణ, బండ నర్సిరెడ్డి, బోయపల్లి మల్లయ్య, గోపగోని సహదేవ్, మల్లయ్య, తీర్పాల భిక్షం, కూనూరు కృష్ణ, ఎర్ర నర్సింహ కల్లూరి శివ, అంబాల మహేష్, ఆకిటి శేఖర్, బాతరాజు విష్ణు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో మంగళవారం కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణప్రధానకార్యదర్శి బందారు ప్రకాశ్‌రెడ్డి, రాంరెడ్డి, మహేశ్, చంద్రశేఖర్‌రెడ్డి, నరేందర్, శ్రీశైలం, మహేశ్, మల్లేశ్, భాస్కర్, శ్రీకాంత్, రాజు, బాలకృష్ణ, బాల్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, రవి, ఎల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు

వలిగొండ : కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి కేశిరెడ్డి నీరజా వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వేములకొండలో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని పులిగిల్ల, పహిల్వాన్ పురం, టేకుల సోమారం గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పాశం సత్తిరెడ్డి, చిలుగురి సత్తిరెడ్డి, సహదేవ, కాసుల వెంకన్న , ఏర్పుల వెంకటేశం, ఎస్‌కే రసూల్, రాములు, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష



భువనగిరి రూరల్ : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోత్కూరు : తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పాలడుగు గ్రామంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. క్యామ మల్లేష్‌యాదవ్‌ను భువనగిరి ఎంపీగా గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీనివాస్‌యాదవ్, సోంమల్లు, సింగిల్ విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత, బీసీసెల్ మండల అధ్యక్షుడు పానుగుల్ల విష్ణుమూర్తి, నాయకులు మర్రి అనిల్, దబ్బాటి శైలజ, మర్రిపల్లి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ ఊడుగు మల్లేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 30, 31, 35వ బూత్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వరగంటి మహేందర్, సుర్వి బాలరాజు, గోశిక భాస్కర్, ఎండీ.ఖదీర్, గోలి శ్రీనివాస్, మారుపాక చింటు, అవిరేణి ప్రభాస్‌రాజు, సుర్వి గణేష్, పేరేపల్లి సాయిరాం, చిక్క బాలకృష్ణ, పోలోజు మారయ్య, కర్నాటి జనార్దన్, వెంకటేశ్, విజయ్ పాల్గొన్నారు.

క్యామ మల్లేష్ గెలుపునకు కృషిచేయాలి

భువనగిరి రూరల్ : మండలంలోని తాజ్‌పూర్, అనంతారం గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, జెడ్పీటీసీ సుబ్బారు బీరుమల్లయ్య, కొలుపుల అమరేందర్, నల్లమాస రమేష్ గౌడ్, చందుపట్ల రాజేశ్వర్‌రావు, బల్గూరి మధుసూదన్‌రెడ్డి, నీల ఓమప్రకాష్ గౌడ్, వెంకటేశ్, ర్యాకల శ్రీనివాస్, చిన్నం మల్లికార్జున్, సామల వెంకటేశ్, ఓరుగంటి రమేష్, పుట్ట వీరేష్ యాదవ్, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, బొట్టు మల్లేష్, పల్లెపాటి కొండల్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఆరూర్, గురునాథపల్లి, నాతాళ్లగూడెం, వెంకటాపురం, గోపరాజుపల్లి గ్రామాల్లో మంగళవారం బీర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీసర్ల సత్తి రెడ్డి, కూనపురి కవిత, మంజుల, నర్సింహ, కొడితాల నాగరాజు, మర్రి వెంకటేశం, నరేష్, రమేష్, ఎలగందుల రవీందర్, తోట నాగయ్య, రాములు, శ్రీనివాస్, నగేశ్ పాల్గొన్నారు.

రామన్నపేట : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ ఆపార్టీ నాయకులు మంగళవారం మండలంలోని ఉత్తటూరు, మునిపంపుల, ఎన్నారం, వెల్లంకి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, ఎంపీటీసీలు వేమవరపు సుధీర్‌బాబు, గాదె పారిజాత, కోళ్ల స్వామి, బలరాం, బొక్క మాధవ రెడ్డి, బందెల రాములు,సాల్వేరు అశోక్, జంగిలి నర్సింహ, మిర్యాల మల్లేశం, ఎడ్ల నరేందర్‌రెడ్డి, పున్న వెంకటేశం, మామిండ్ల అశోక్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలని కోరుతూ మండలంలోని రాళ్లజనగాం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మిట్ట వెంకటయ్య, పాండు రాజు కమలాకర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ పట్టణ కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి పాల్గొని బీఆర్ఎస్‌కు ఓటు వేసి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, మాజీ ఎంపీపీ సార సరస్వతీబాలయ్యగౌడ్, కౌన్సిలర్ దేవరాయ కుమార్, గునిగంటి మల్లేశ్, వంగూరి పెంటయ్య, గుండు ప్రవీణ్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి



రామన్నపేట : ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని బీసీ కుల సంఘాల రాష్ట్ర కన్వీనర్ బోళ్ల కరుణాకర్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు బీసీ కులాల మద్దతు ఉంటుందన్నారు. బీసీలందరూ బూర నర్సయ్యగౌడ్ గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశంలో బీసీ నాయకులు సూర్యా రావు, ఓబీసీ సెంట్రల్ కమిటి అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, బైరి శేఖర్, రాజు, కొల్లి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆపార్టీ నాయకులు మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు పలపు దుర్గయ్య, మదూరి ప్రభాకర్‌రావు, వెంకటేశ్వరాచారి, కొమ్ము యాదయ్య, మధుకర్‌రెడ్డి, సిందం లింగయ్య, హరిబాబు, భిక్షపతి పాల్గొన్నారు.

టీడీపీతోనే రాజకీయ చైతన్యం

చౌటుప్పల్ : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే ప్రజల్లో రాజకీయ చైతన్యం ఏర్పడిందని టీడీపీ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కుందారపు కృష్ణాచారి అన్నారు. పట్టణ కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో లక్ష్మయ్య, ఎండీ షరీఫ్, కార్యదర్శులు గుమ్మడి గోవర్ధన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, గోశిక చక్రపాణి, పార్వతమ్మ, ఆంటోని, వెంకన్న, గడ్డం కృష్ణయ్య, సుబ్బారావు, వెంకటేశం, నాయకులు నల్ల పర్వతాలు, వెంకటేశం, మారగోని అశోక్, ఎడ్ల రాం రెడ్డి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సుంకరి జంగయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి



మోత్కూరు : ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు



వలిగొండ : వెల్వర్తిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

వలిగొండ : పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని వెల్వర్తిలో స్పెషల్ పోలీసులు, స్థానిక పోలీసులతో కలిసి కవాతు నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలో ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోలీసులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ మహేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్: ప్రజలందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ స్థానిక పోలీసులు, సీఆర్పీ బలగాలు మంగళవారం మున్సిపల్ కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.